


# కౌముది పై మీ ప్రతిస్పందన

తన రెగ్యులర్ ట్రెండ్ కి భిన్నంగా కౌముది ప్రచురించిన మే నెల ముఖ చిత్రం మనోహరంగా ఉంది. అలానే అతి పవర్ ఫుల్ గా కూడా వుంది. ముఖచిత్రానికి తగినట్టు మీరు ఇచ్చిన వ్యాఖ్యానం దానికి మరింత పవర్‌ని ఇచ్చింది. వ్యాఖ్య చదివాక మళ్ళీ, మళ్ళీ ముఖచిత్రం చూశాను. చిత్రకారుడు ఈశ్వర్ గారికి అభినందనలు.

*ఎ.కె.కబీర్, సెంట్ లూయిస్*

మీకు తెలిసే ప్రచురించారో, తెలీక ప్రచురించారోకానీ మే నెలలో ఎన్టీర్ గారి జన్మదిన సందర్భంగా మీరు ప్రచురించిన ముఖ చిత్రంగా అద్భుతంగా ఉంది.. మళ్ళీ ఒకసారి 30 సం వత్సరాల క్రిందటి విజయా వారి పత్రికల ముఖచిత్రాలు చూసినట్లనిపించింది. మీ ఎంపికకీ, ఆర్టిస్ట్ ఈశ్వర్ గారికీ కుడోస్..!

*రమణ పుట్టగుంట, జర్మనీ*

ప్రతినెలా వచ్చే సంచిక ముఖచిత్రం ఎలా వుంటుందా అని ఊహిస్తూ ఉంటాము.. మా అంచనాలకి అందకపోయినా అందంగా వచ్చిన మే నెల సంచిక మమ్మల్ని ఆనందసాగరంలో ముంచెత్తింది.

*ప్రతిభా సుశీల, హైదరాబాదు*

మే నెల 'అంతరంగ తరంగాలు' లో ఎమెస్కో మూలపురుషుడు ఎం.ఎన్ రావు గారి గురించిన వ్యాసం చాలా ఇన్‌ఫర్మేటివ్ గా వుంది. 30-40 సంవత్సరాల క్రిందట ఇంటింటా సొంత గ్రంధాలయం ప్రణాళికలో నేను కొనుక్కున్న నవలలు ఇంకా కొత్తగా ఉన్నాయి. అలాంటి మహత్తర భాగ్యాన్ని తెలుగు వారికి అందించిన ఎం.ఎన్.రావు గారి గురించి తెలుసుకుని చాలా ఆనందించాము. ఇటువంటి అరుదైన వ్యాసాలని అందించే మీకృషి అమోఘం..

*బిక్కవోలు సుబ్బలక్ష్మి, విజయవాడ*

'కొండవాగులో బంతి' అందమైన కవితా ధారలా సాగింది. పాత కథనే కథనం తో సరికొత్తగా ఎలా చెప్పొచ్చో చూపించారు రచయిత. మా అభినందనలు

*-ఈడుపుగల్లు రమణీ కుమారి, లూజియానా స్టేట్ యూనివర్సిటీ, లూజియానా*

సోమంచి ఉషారాణి గారి కథ ఎత్తుగడ బావుంది కానీ ముగింపు నచ్చలేదు. ఎందుకో చెప్పలేము కానీ డైజెస్ట్ కాలేదా ముగింపు.

*ఎస్.ఆర్. భాస్కర రావు, సింగపూర్*

'ప్రేమలేని చోటు ' సీరియల్ చాలాఇంట్రెస్టింగ్ గా సాగుతోంది. రచయిత్రి కథని నడిపిస్తున్న తీరు అమోఘం.. చక్కని స్క్రీన్ ప్లే ఉన్న సినిమా చూస్తున్నట్లు ఉంది.

*గొల్లపల్లి లీలారాణి, వాంకూవర్, కెనడా*

అలనాటి ఆణి ముత్యం శీర్షికలో ప్రచురించిన కథ, రచయిత శారద గురించి మీరు రాసిన పరిచయం చదివి చాలా ఆశ్చర్యపోయాము. వీరి గురించి మేము ఇంతకు ముందెప్పుడూ వినలేదు. ఇలాంటి అరుదైన రచయిత / త్రు ల రచనలు నిజంగా మాకు ఆణిముత్యాలే.. మీ శ్రమ మెచ్చుకోదగ్గది.

*కె.రాజేంద్ర ప్రసాద్, బటర్ వర్త్, మలేసియా*

ఈ నెల విజేత బొబ్బా వెంకటాద్రి గారి గురించి చదివి చాలా థ్రిల్లింగ్ గా ఫీలయ్యాను. నేను హైదరాబాదులో వారితో కలిసి దాదాపు 40 సంవత్సరాల క్రిందట వార్నర్ హిందుస్తాన్ లో పనిచేశాను. వీరు అమెరికాలో వున్నారని విన్నాను కానీ కలుసుకోలేకపోయాను. ప్రస్తుతం డెట్రాయిట్ లో మా అబ్బాయి వద్ద రిటైర్మెంట్ జీవితం గడుపుతున్నాను. వెంకటాద్రి గారి చిరునామా తెలియచేస్తే సంతోషిస్తాను

*దాసరి రాఘవయ్య, ట్రాయ్, మిచిగన్*

'ఆనందో బ్రహ్మ' మమ్మల్ని కడుపుబ్బా నవ్విస్తోంది. ఇందులోని యానెక్డోట్స్ ని మా స్నేహితులందరికీ చెప్పి నవ్విస్తున్నాను. నలుగురం కలిసి నపుడు చెప్పుకుని నవ్వుకునేందుకు జోక్స్ ఫ్రెష్ గా వుంటున్నాయి. బ్రహ్మానందం గారికి మా అభినందనలు.

*పోలవరపు సత్య శ్రీనివాస్, హ్యూస్టన్*

'ఆ పాట మధురం' చదువుతున్నంత సేపూ..మేమూ మా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోతున్నాము. ఇలాంటి మనసుకి హత్తుకునే శీర్షికలు అందిస్తున్న కౌముది కి కృతజ్ఞతలు

*ఎస్.ఆర్. శ్రీవాణి , ఫీనిక్స్, అరిజోనా*

ఇవాళ పొద్దున్నే, కౌముది లో ఆర్టికల్ "అస్త్రం". విమర్శనా వ్యాసం, శంకరాభరణం మీద రాసింది, చదవడం జరిగింది. చదువుతుంటే నా చిన్నప్పటి సంగతంతా ఒకటి గుర్తుకొచ్చింది. మా ఇంటిలో అన్ని రకాల సాహిత్య పరమయిన పుస్తకాలు ఉండేవి. వాటితో పాటు, "రంగనాయకమ్మ" రాసిన "రామాయణ విషవృక్షం" కూడా మూడు భాగాలుండేవి. కాస్త తెలివి వచ్చాక ఒకసారి, నేను దాన్ని చదవటం జరిగింది. స్వతహాగా, మా ఇంటిలో కొంచెం దైవ భక్తి తక్కువగానే ఉండటం కారణంగా... (అప్పట్లో లెండి) అది చదువుతుంటే ఒక రకమయిన ఎంజాయిమెంట్ కలిగింది. అందులో కొన్ని విచిత్రమైన లాంగ్వేజ్‌లు, స్టోరీలు రాసింది రంగనాయకమ్మ.

ఉదాహరణకి రాముడు, లక్ష్మణుడు, సీతమ్మ వారు అడవిలో వెళుతున్నారట... రాముడు ముందు, వెనక సీతమ్మ, వాళ్ళ ఇద్దరి బట్టల్ని మోసుకుంటూ లక్ష్మణుడు ... దారిలో ఒక చాకలి వాడు వీళ్ళని చూసి వీళ్ళు కూడా వాళ్ళ కులం వాళ్ళే అనుకున్నాడట. వెనకాల ఉన్న లక్ష్మణుడుని ఆపి, ఏం బాబూ, ఏ ఊరు మీది, రోజుకు ఏ పాటి ఉతుకుతావు, అని అడిగాడట.. దానికి లక్ష్మణుడు... చెంపలేసుకుని... అవ్వ.. అవ్వ మీరు పొరపడుతున్నారు అదిగో ఆ ముందున్నది మా అన్నగారు... అయోధ్య రాముడు.. వెనక సీత మరి నేను లక్ష్మణుడిని అని చెప్పుకొచ్చాడట. అంతా విని చాకలివాడు అనుకున్నాట్ట.. ఇంకా నయం పిచ్చోళ్ళని తెలియదు... ఎర్రగా ఉన్నాడు కదా అని మా పిల్లకి అడుగుదాము అనుకున్నా అని.

ఇలాంటి కథలు ఎన్నో...స్పెషల్గా she used sentences like "రాముడు బుర్ర గోక్కున్నాడు లాంటివి".. లేక పోతే... రాముడు ఇప్పటికి పది బాణాలేసాడు.. ఒక బాణం అని అన్నీ అబద్ధాలే అంటూ రాసింది...

ఇది జరిగాక కొంచెం తెలివొచ్చాక, విశ్వనాథ సత్యన్నారాయణ గారి శిష్యురాలు "లత" అని, రామాయణ విషవృక్ష ఖండన" అని రాసింది.. అందులో చాలా బాగా రాసింది.... ఆ రోజుల్లో ఆమె అది చెప్తుతూ... రంగనాయకమ్మ రాముణ్ణి తిట్టుకుంటూ కూడా, అన్ని సార్లు రాముణ్ణి తలచుకుంది కాబట్టి.. పుణ్యం సంపాదించింది అని .. అది నాకు నచ్చింది.

నా ఇంకో ఎక్స్‌పీరియన్సు.. ఎప్పుడైతే రామాయణ విషవృక్షాన్ని చదివానో అప్పుడు యాదృచ్ఛికంగానే కావొచ్చు.. నాకు చెడు జరిగినట్టుగా అనిపించింది.. బహుశా అది విషవృక్షం కావడం వల్లనేమో.. మా నాన్నగారితో అంటే.. ఆయన కూడా అలానే అన్నారు.. ఆ తరువాత... నేను మా నాన్నగారికి చెప్పి ఆ పుస్తకాలని లైబ్రరీకి డొనేట్ చెయ్యడం జరిగింది..

ఇవ్వాళ అస్త్రం చదువుతుంటే.. కొంచెం అలాంటి ఆనందం "విషవృక్షం" చదివిననాటి లాంటిది కలిగింది.. ఒక రకంగా ప్రసాద్‌గారు బాగానే రాశారు... కానీ నిజానికి ఆలోచిస్తే... మనం కచ్చితంగా రియాలిటీస్ మాత్రం తీస్తే.. ఏ సినిమా నడుస్తుందంటారు? జనాల్లో సంగం మందికి... అంత టైమ్ లేదు... పెట్టిన డబ్బులకు మూడు గంటలపాటు ఆనందం లేక వినోదం అందం కలిగిందా లేదా అని. శంకరాభరణం చూసినవాళ్ళందరూ.. ఇవన్నీ ప్రాక్టికల్‌గా ఆలోచించకుండా ఏమనుకున్నారంటే.. మంచి సాంగ్స్ ఉన్న సినిమా.. క్లాస్ ప్లస్ మాస్ అందరికీ అని చెప్పి. నిజం చెప్పాలి అంటే ప్రసాద్ గారు వ్రాసిన శైలి బాగుంది.

శంకరాభరణం గురించిన సద్విమర్శలు చెయ్యాలంటే..

1) శాస్త్రి ప్లస్ తులసిల.. కాలానుబంధం అన్నట్టుగా చూపించారేమో.. పిల్లలకు పాఠాలు చెప్తుతూ... బీచ్‌లో/ నది ఒడ్డులో పాడుతూ శాస్త్రి will see her dancing and when she stops, he continues to sing.. which is a showing the relation.

2) కూతురు ఆల్‌రెడీ ఒకసారి కలలు కంటూ మిస్టేక్ చేసినట్టుగా చూపించారు.. (సామజ వరగమన పాటలో)... so obvious she could not become successor.

3)శాస్త్రిగారికి క్షమాగుణము ఉంది అని చెప్పటానికి ఆల్‌రెడీ అల్లుణ్ణి (చంద్రమోహన్ పాడటం చూసాక అల్లుణ్ణి చేసుకోవడానికి వొప్పుకున్నట్టు) క్షమించినట్టు చూపించారు.. also when other singers always tease him, he showed patience etc. so కాబట్టి తన పని వాళ్ళని కూడా క్షమించాడు అనుకోవచ్చు.

4)తులసి కొడుకును ఆయన కాళ్ళ దగ్గర చేర్చడానికే అన్ని రోజులు బతికున్నట్టు అనుకోవాలి... గండపెండేరం తొడగ్గానే .. she is done అన్నమాట.

5) why people attend the program at the end అంటే.. ఇవాళా రేపు.. రీజన్స్ అక్కర్లేదు.. తలా పది రూపాయలు ఇచ్చుండొచ్చు, ప్రసాద్ గురించి గుడికొచ్చెవాళ్ళలా.. మరింకెందుకో వచ్చుండొచ్చు... We have seen changes happened in real life.. ఒకప్పుడు సినిమాలో "ముద్దు" గురించి మాట్లాడితే.. సెన్సార్.. ఇప్పుడు ముద్దు పెట్టుకున్నా సెన్సార్ కాదు.. సో కాలక్రమేణా జనాల ఇష్టాలు ఛేంజ్ అయ్యాయి కదా? అలాఅని మనం ఇపుడు కూడా, NTR,ANR పాత సిన్మాలు చూడట్లే.. అలాగే జనాలు అందరూ శంకరశాస్త్రి గారి లాస్ట్ ప్రోగ్రామ్‌కి వచ్చారన్నమాట.

అంతెందుకు లాస్ట్ వీక్ మిలిపిటాస్ లో "పి.బి.శ్రీనివాస్" ప్రోగ్రామ్ కి, టిక్కెట్సు దొరకక, సగం మంది జనాలు బయటనుంచే వెళ్ళిపోయారు. It depends on timing/place etc కూడా.

6) అదే "గంభీరమైన" శంకర శాస్త్రి... దుకానం వాడి దగ్గర అడుక్కోవడం చూపించారు అలాగే... సగం డబ్బుల్ని పనివాళ్ళకిచ్చినట్టు కూడా చూపించారు. కూతురిని సామజవరగమన పాట తరువాత తిట్టాక, చేతిలో హారతిస్తాడు.. అదే రాత్రి కూతురు వచ్చి వెన్న రాస్తుంది.. అపుడు తండ్రిగా ఏడ్వడం కూడా చూపించారు... Its like a feeling of "లెక్కల మాస్టారు కొడుకు" లెక్కల్లో వందకి పది మార్కులు వస్తే అన్నట్టు అన్నమాట.

7) ఇలా ఇంకా ఎన్నో చెప్పుకోవచ్చు... శంకర శాస్త్రి పాదాలకి రక్తం రాయడం ఆల్‌మోస్ట్ ద్రౌపది జుట్టుకి శిశుపాలుడి రక్తం రాయడంలా.. అక్కడి సంప్రదాయం...

just my 2 cents

*రఘునాథ్ దెందుకూరి,మిలిపిటాస్*